Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం


Follow

పేజీలు 10

ఆదివారం, ఆగస్టు 10, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## లాయర్లపై బార్ల వసూళ్లు కుదరవు



న్యూఢిల్లీ: లాయర్ల పేర్ల నమోదుకు రాష్ట్రాల బార్ కౌన్సిళ్లు కానీ, బిసిఐ కానీ ఎటువంటి ఐచ్ఛిక రుసుం వసూళ్లకు దిగరాదు. సుప్రీంకోర్టు ఈ విషయాన్ని తమ ఆదేశాలలో వెలువరించింది. ఇటువంటి వసూళ్లు అవి ఇష్టపూర్తివి అయినా తప్పిదం కిందికి వస్తాయని స్పష్టం చేశారు. లాయర్లుగా నమోదుకు ఉండే చట్టబద్ధమైన ఫీజును లా పట్టభద్రుల నుంచి వసూలు చేసే ప్రక్రియ ఉంది. దీనికి మించి లాయర్లపై ఎటువంటి ఇతరత్రా రుసుం ఏ రూపంలో కూడా తీసుకోవడానికి వీల్లేదని న్యాయమూర్తులు జెబి పార్థీవాలా, ఆర్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం తెలిపింది.



# రాఖీ వేడుకల్లో కెసిఆర్

హైదరాబాద్: రాఖీ పౌర్ణమి సందర్భంగా బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్‌కు ఆయన సోదరీమణులు రాఖీ కట్టారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో అక్కాచెల్లెళ్లు కలిసి కెసిఆర్‌కు హారతి పట్టి, రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి ఆశీర్వదించారు. ఈ వేడుకలలో కెసిఆర్ సతీమణి శోభమ్మ, కెసిఆర్ అక్కలు లక్ష్మీబాయి, జయమ్మ, చెల్లెలు వినోదమ్మ పాల్గొన్నారు.

**ఈసారి రాఖీకి వేడుకలకు దూరంగా కెటిఆర్, కవిత**

ప్రతీ రాఖీ పౌర్ణమికి తమ అనుబంధాన్ని చాటే అన్నా చెల్లెళ్లు కెటిఆర్, కవిత ఈసారి మాత్రం దూరంగా ఉన్నారు. ప్రతి ఏటా అన్న కెటిఆర్‌కు క్రమం తప్పకుండా రాఖీ కట్టే కవిత ఈ సారి కట్టలేకపోయారు. ఇటీవల ఓ టివి ఇంటర్వ్యూలో ఈసారి మీ అన్న కెటిఆర్‌కు రాఖీ కడతారా..? అని కవితను అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ, రక్త సంబంధం వేరు..రాకీయాలు వేరు కచ్చితంగా మా అన్నకు రాఖీ కడతాను అని కవిత చెప్పారు. కాగా, శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా.. అన్నకు రాఖీ కట్టేందుకు వస్తానంటే తాను హైదరాబాద్‌లో లేనని, కలవలేనని చెప్పినట్లుగా కవిత సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. రాఖీ వేడుకల గురించి కొందరు విలేకరులు కవితను సంప్రదించగా, అన్న కెటిఆర్ బెంగళూరులో ఉన్నట్లు చెప్పారని, ప్రస్తుతం తాను హైదరాబాద్‌లో అందుబాటులో లేనని మెసేజ్ పెట్టారని తెలిపారు. అందుకే రాఖీ వేళ అన్నకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఉందని చెప్పారు. కెటిఆర్ బెంగళూరులో ఉండటమే ఇందుకు కారణమా.. లేక కొన్నాళ్లుగా పార్టీ పరంగా నెలకొన్న విబేధాలు కారణంగా నిలిచాయా? అని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# హిమాయత్‌సాగర్ వద్ద గేట్‌వే ఆఫ్ హైదరాబాద్: సీఎం రేవంత్

- నగరానికి ముఖద్వారంగా ఎత్తయిన ఐకానిక్ టవర్
- అద్భుత పర్యాటక ప్రాంతంగా బాపూఘాట్ పరిసరాలు
- బహుళ ప్రయోజనాలుండేలా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు
- అధ్యయనం, డిజైన్ల పనులు వేగవంతం చేయండి
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్: మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును బహుళ ప్రయోజనాలు ఉండేలా రూపకల్పన చేయా లని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌కు ముఖద్వారంగా ఉన్న హిమాయత్‌సాగర్ గాంధీ సరోవర్ వద్ద ఔటర్ రింగ్‌రోడ్డుపై గేట్ వే ఆఫ్ హైదరాబాద్ పేరిట ఐకానిక్ టవర్‌ను నిర్మించాలని సూచించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై సీఎం శనివారం పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా గేట్ వే ఆఫ్ హైదరాబాద్ ఉండాలని తెలిపారు. ఓఆర్ఆర్‌కు ఒక వైపున ఎకో థీమ్ పార్క్ అభివృద్ధి చేసి, మరోవైపు బాపూఘాట్ దిక్కున భారీ ఐకానిక్ టవర్ నిర్మించాలని ఆదేశించారు. అందుకు తగిన డిజైన్లు రూపొందించాలని సూచించారు. బాపూఘాట్ చుట్టూ ఉన్న ప్రాంతాన్ని అందరినీ ఆకట్టుకునేలా డిజైన్ చేయాలని చెప్పారు. హిమాయత్ సాగర్ దగ్గర అప్రోచ్ రోడ్ నుంచి అత్తాపూర్ వైపు వెళ్లేందుకు కొత్త ఫ్లైఓవర్ నిర్మించాలని.. గాంధీ సరోవర్ చుట్టూ ఈ ఫ్లైఓవర్ కనెక్టివ్ కారిడార్‌లా ఉండాలని తెలిపారు. గాంధీ సరోవర్ వద్ద నిర్మించే ఐకానిక్ టవర్ ప్రపంచంలోనే ఎత్తయిన టవర్‌గా ఉండాలని సీఎం సూచించారు. ఐకానిక్ టవర్ తదితర వాటికి డిజైన్లు రూపకల్పన చేసి,

(మిగతా 2వ పేజీలో)





# ఐదు పాక్ జెట్ల కూల్చివేత

ఆపరేషన్ సిందూర్
భారతీయ వాయుసేన విజయవంతమైన చర్య

ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్

ఆపరేషన్ సిందూర్ భారతీయ వాయుసేన నిర్వహించిన విజయవంతమైన సైనిక చర్య అని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ చెప్పారు. ఉగ్రవాద శిబిరాల ధ్వంసానికి ఉద్దేశించిన ఈ దాడులలో మనం ఐదు పాకిస్థానీ ఫైటర్ జెల్లను కూల్చేశాయని తెలిపారు. ఇందులో ఒకటి అతి పెద్ద విమానం అని వివరించారు. శనివారం ఇక్కడ జరిగిన ఎయిర్ చీఫ్ మార్షల్ ఎల్ఎం కత్రే 16వ స్మారకోపన్యాస సభలో ఈ విషయాలను ఆయన తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌కు పలు ప్రత్యేకతలు ఉన్నాయి. భారతీయ వాయుసేన ఇంతకు ముందెన్నడు జరపని తీవ్రస్థాయి సైనిక చర్యగా నిలిచిందన్నారు. ఆపరేషన్ సిందూర్‌లక్షం విజయవంతం అయిందని పరోక్షంగా వివరించారు. పాక్ స్థావరాల్లో ఉన్న కొన్ని ఎఫ్ 16లు ఒక ఎడబ్లుసి హాంగర్‌ను కూల్చివేయడం జరిగింది. ఈ దశలో ఆ వైపున ఐదుగురు పైలట్లు మృతి చెందినట్లు

(మిగతా 2వ పేజీలో)

## పాదయాత్ర నాదే... మీనాక్షిది కాదు

- విడతల వారీ పాదయాత్రలో
- సీఎం, డిప్యూటీ సీఎం సైతం పాల్గొంటారు
- కేడర్‌లో ఆత్మవిశ్వాసం కోసమే రేవంత్ 'పదేళ్లపాటు సీఎం' వ్యాఖ్యలు
- తెలంగాణకు బీసీ నేత సీఎం అవుతారు.. అదీ కాంగ్రెస్ పార్టీలోనే
- మీడియాతో ఇష్టాగోష్టిలో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్



హైదరాబాద్: జనహిత పాదయాత్ర నిర్వహించాలనుకున్నది తానేనని.. తమ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ కాదని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు. కొందరు కావాలనే దాన్ని మీనాక్షి పాదయాత్రగా ప్రచారం చేశారన్నారు. శనివారం గాంధీ భవన్‌లో ఆయన విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఈ నెల 23 తర్వాత జనహిత పాదయాత్ర

(మిగతా 2వ పేజీలో)

## ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లాంట్లు

- పంచాయతీ భవనం నుంచి సచివాలయం వరకు ఏర్పాటు
- పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ ఖాళీ భూముల్లో కూడా..
- వెంటనే ఖాళీ భూములు, భవనాల వివరాలు పంపండి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం





## త్వరలో ఏఐ వర్శిటీ ఏర్పాటు



## భారత్-ఒమన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం



## ట్యాపింగ్ జరగలేదని కెటిఆర్ ప్రమాణం చేస్తావా? నేను చేయడానికి రెడీ: బండి సంజయ్





## గ్రేటర్‌లో కుండపోత..

వాయిస్ టుడే
ఆదివారం,
ఆగస్టు 10, 2025

# పాదయాత్ర నాదే.. మీనాక్షిది కాదు



మళ్లీ మొదలు పెడతామన్నారు. విడతలవారీగా జరిగే ఈ పాదయాత్రలో వీలు, సమయాన్ని బట్టి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు కూడా పాల్గొంటారని తెలిపారు. తొలివిడత పాదయాత్రలో ప్రభుత్వ పనితీరుపై ప్రజలు సంతృప్తిగా కనిపించారన్నారు.

**4-5 రోజుల్లో బీసీ రిజర్వేషన్లపై తదుపరి కార్యాచరణ**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించనక్కర్లేదని మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు. కేబినెట్ తీర్మానాలు, అసెంబ్లీలో బిల్లులు, కులగణన లాంటి వ్యవహారాలు ఆషామాషీగా జరగవని.. ప్రజలన్నీ అర్థం చేసుకుంటారన్నారు. ఢిల్లీలో తాము నిర్వహించిన ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడానికి షెడ్యూల్ కుదరకపోవడమే కారణమన్నారు. నాలుగైదు రోజుల్లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశమై బీసీ రిజర్వేషన్లపై తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తుందని చెప్పారు. తెలంగాణకు బీసీ నేత సీఎం అవుతారని.. అది కూడా తమ పార్టీలోనే కచ్చితంగా ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

**మా మధ్య విభేదాల్లేవు**

సీఎం రేవంత్‌రెడ్డికి, తనకు మధ్య విభేదాలున్నట్లు కొందరు విషప్రచారం చేస్తున్నారని.. అందులో నిజం లేదని మహేశ్‌గౌడ్ వివరించారు. సీఎంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని, అలా ఉండబట్టే బీసీ రిజర్వేషన్లపై ఇంతవరకు పోరాడగలిగామని చెప్పారు. పదేళ్ల తానే సీఎంగా ఉంటానని రేవంత్‌రెడ్డి చెప్పడంలో తప్పేమీ లేదన్నారు. పార్టీ కార్యకర్తలు, ప్రభుత్వ యంత్రాంగంలో ఆత్మవిశ్వాసాన్ని నింపడం కోసమే ఆయన ఆ వ్యాఖ్యలు చేసి ఉంటారన్నారు. గతంలో పీసీసీ చీఫ్‌గా పనిచేసినప్పుడు.. ప్రస్తుతం సీఎంగా పనిచేస్తున్నప్పుడు రేవంత్‌రెడ్డిలో చాలా మార్పు వచ్చిందని చెప్పారు. నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు పూర్తయిందని, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డిల అంశాన్ని క్రమశిక్షణా కమిటీ పరిశీలిస్తుందన్నారు.

**జూబ్లీహిల్స్‌లో గెలుపు మాదే**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో తమ విజయం నల్లేరుపై నడకేనని మహేశ్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే చనిపోతే వారి కుటుంబ సభ్యులకు అవకా శం ఇచ్చే సంప్రదాయానికి తిలోదకాలిచ్చింది కేసీఆరేనని.. తాము జూబ్లీహిల్స్‌లో తప్పక పోటీ చేస్తా మ ని చెప్పారు. ఉపఎన్నిక నోటిఫికేషన్ రాగానే అభ్యర్థి ని ప్రకటిస్తామని మహేశ్‌కుమార్‌గౌడ్‌చెప్పారు.

# ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లాంట్లు

**పంచాయతీ భవనం నుంచి సచివాలయం వరకు ఏర్పాటు**

**పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ ఖాళీ భూముల్లో కూడా..**

**వెంటనే ఖాళీ భూములు, భవనాల వివరాలు పంపండి**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం**




హైదరాబాద్: గ్రామ పంచాయతీ భవనం నుంచి సచివాలయం వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వ భవనాలు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా పౌర గిరిజన వికాస పథకం అమలుపై శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సోలార్ విద్యుత్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు. అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్‌కు పంపాలని ఆదేశించారు. రాష్ట్రంలోని కలెక్టరేట్లన్నీ ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాద్ నుంచే పంపిస్తామని తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్లపై కలెక్టర్లు పంపాల్సిన వివరాలతో ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నామని, అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారంలోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని ఆదేశించారు.

**స్కూళ్లపై కూడా సోలార్ ప్లాంట్లు**

ప్రభుత్వ భవనాలతోపాటు ప్రభుత్వ పాఠశాలలు, జూని యర్, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు వివరా లు పంపాలని కలెక్టర్లను భట్టి విక్రమార్క ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు, భవనాల శాఖల పరిధిలో పెద్ద ఎత్తున ఉన్న ఖాళీ భూముల వివరాలు సైతం పంపాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ చట్టం కింద పంపిణీ చేసిన 6.70 లక్షల ఎకరాల్లో ఇందిరా సౌరగిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ఇవి ప్రారంభించామని, ఈ నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు.

# భారత్-ఒమన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం



న్యూఢిల్లీ : భారత్ ఒమన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) త్వరలోనే అమలులోకి వస్తుంది. ఈ మేరకు ప్రకటన వెలువడుతుంది. అధికార వర్గాలు శనివారం ఈ విషయం వెల్లడించాయి. ఇప్పుడు ఈ ఒప్పంద అరబీ ప్రతిని ఒమన్‌లో రూపొందిస్తున్నారు. ఆ తరువాత ఉభయదేశాల మంత్రి మండలి సమావేశాలలో దీనిని ఆమోదించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఒప్పందం ఖరారు తరువాతి ప్రకటనపై ఇరు దేశాల ఉన్నత నాయకత్వాలు అంగీకారానికి వచ్చాయి. ఇక ఎప్పుడు దీనిపై అధికారిక ప్రకటన ఉంటుందనేది త్వరలోనే తెలుస్తుందని అధికారులు వివరించారు. రెండు మూడు నెలలోపే ఒప్పందం వెలువడుతుందని తెలిపారు.

# పుతిన్, ట్రంప్ భేటీ 15న

**వేదిక అలస్కా**

**నాలుగేళ్ల తర్వాత జరుగబోతున్న ముఖాముఖి చర్చలు**

**ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ముగించేలా పుతిన్‌పై ఒత్తిడి పెంచే అవకాశం**



వాషింగ్టన్: ప్రపంచ దేశాలు ఆసక్తికరంగా ఎదురు చూస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధినేత పుతిన్ భేటీకి వేదిక, తేదీ ఖరారయ్యాయి. ఈ నెల 15వ తేదీన అలస్కాలో ఇరువురు నేతలు సమావేశం కాబోతున్నారు. డొనాల్డ్ ట్రంప్ ఈ విషయం స్వయంగా వెల్లడించారు. పుతిన్‌తో తన భేటీ గురించి శనివారం సోషల్ మీడియాలో పోస్టు చేశారు. వచ్చే శుక్రవారం రష్యా అధ్యక్షుడిని కలుసుకోబోతున్నట్లు తెలిపారు. ఇద్దరు నేతలు ముఖాముఖి సమావేశం అవుతుండడం నాలుగేళ్ల తర్వాత ఇదే మొదటిసారి కావడం విశేషం. ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ముగించే దిశగా పుతిన్‌ను ట్రంప్ ఒప్పిస్తారా? అనేది చర్చనీయాంశంగా మారింది. రష్యా నుంచి ముడిచమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై ట్రంప్ టారిఫ్‌ల మోత మోగించారు. భారత ఉత్పత్తులపై ఏకంగా 50 శాతం సుంకాలు విధించారు. అంతేకాకుండా రష్యా ప్రత్యర్థి దేశమైన ఉక్రెయిన్‌పై సైనిక సాయం భారీగా పెంచబోతున్నట్లు ప్రకటించారు. ఈ తరుణంలో ట్రంప్, పుతిన్ భేటీ విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత యూరప్‌లో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న అతిపెద్ద యుద్ధం ఉక్రెయిన్%-%రష్యా సమరమే. దీనికి సాధ్యమైనంత త్వరగా తెరదించాలని ట్రంప్ పట్టుదలతో ఉన్నారు. పుతిన్‌ను కలుసుకోబోతున్నట్లు ఇటీవల హఠాత్తుగా ప్రకటించి, అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు.

**ఒకప్పటి రష్యా భూభాగమే అలస్కా**

పుతిన్, ట్రంప్ సమావేశానికి అలస్కా వేదిక అవుతుండడం మరో విశేష పరిణామం. అలస్కా 1867 దాకా రష్యా సామ్రాజ్యంలో అంతర్భాగమే. అప్పటి జార్ చక్రవర్తి అలెగ్జాండర్-2 ఈ ప్రాంతాన్ని అమెరికాకు విక్రయించారు. బ్రిటిష్ సైన్యం దీన్ని ఆక్రమిస్తుందన్న భయంతో అప్పటికప్పుడు అమ్మకానికి పెట్టారు. ఎకరాకు ఒక డాలర్ చొప్పున అమ్మేసినట్లు చెబుతుంటారు. 19వ శతాబ్దంలో ప్రపంచంలో ఇది అతిపెద్ద రియల్ ఎస్టేట్ లావాదేవీల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ప్రస్తుతం అలస్కా భూభాగం విలువ 10 బిలియన్ డాలర్లు(రూ. 8.75 లక్షల కోట్లు) ఉంటుందని అంచనా. బంగారం సహా సహజ వనరులకు లోటులేని ప్రాంతం అలస్కా. అమెరికా విస్తీర్ణంలో ఐదింట ఒక వంతు అలాస్కా ఉంటుంది. అలస్కాతో రష్యాకు విడదీయరాని అనుబంధం ఉంది.

**ఆగస్టు 15న సమావేశం ఎందుకు?**

ఇక ఇద్దరు కీలక నాయకుల భేటీ కోసం నిర్ణయించిన తేదీకి కూడా చెప్పుకోదగ్గ ప్రాధాన్యం ఉంది. ఆగస్టు 15వ తేదీ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తేదీ అని మనకు తెలుసు. కానీ, ఎక్కువ మందికి తెలియని సంగతి ఏమిటంటే.. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తేదీ ఆగస్టు 15. జపాన్ చక్రవర్తి హిరోహితో లొంగుబాటు ప్రకటనతో ఈ యుద్ధం ముగిసింది. ఈ ఏడాది ఆగస్టు 15న రెండో ప్రపంచ యుద్ధానికి 80 ఏళ్లు పూర్తికాబోతున్నాయి. 1945 ఆగస్టు 15న రెండో ప్రపంచ యుద్ధానికి తెరపడగా సరిగ్గా రెండేళ్లకు ఇండియాకు స్వాతంత్ర్యం లభించింది. జపాన్‌లో మిత్రదేశాల సైన్యాన్ని లార్డ్ లూయిస్ మౌంట్‌బాటెన్ ముందుండి నడిపించారు. విజయం చేకూర్చి పెట్టారు. అదే మౌంట్‌బాటెన్ ఇండియా గవర్నర్ జనరల్ హోదాలో 1947లో స్వాతంత్ర్య దినాన్ని ఆగస్టు 15గా నిర్ణయించారు. అది ఆయనకు ఇష్టమైన తేదీ కావడమే ఇందుకు కారణం. ప్రస్తుతం ఆగస్టు 15వ తేదీన పుతిన్, ట్రంప్ కలుసుకోబోతున్నారు.

# హిమాయత్‌సాగర్ వద్ద గేట్‌వే ఆఫ్ హైదరాబాద్: సీఎం రేవంత్

రెండు నెలల్లో టెండర్లు పిలిచేందుకు వీలుగా పనుల వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. తాగు నీటితోపాటు వరద నీటి నిర్వహణకు వీలుగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ ఉండాలని సీఎం అన్నారు. వివిధ దేశాల్లో అమల్లో ఉన్న ప్రాజెక్టుల నమూనాలు పరిశీలించాలని పురపాలక శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ తాగు నీటిని హైదరాబాద్ నగర అవసరాలు తీర్చేందుకు మరింత సమర్థంగా వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. స్థలం వృథా కాకుండా మూసీ పరీవాహక ప్రాంతం ఇరువైపులా భూగర్భంలో భారీగా వాటర్ స్టోరేజ్ సంప్‌లు నిర్మించి.. అక్కడి నుంచి నీటి సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

# ఐదు పాక్ జెట్ల కూల్చివేత

తమకు సమాచారం ఉందని వివరించారు. సరిహద్దులకు ఆవల దాదాపు 300 కిలోమీటర్ల దూరంలో ఈ చర్య జరిగిందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ దశలో పలు మానవరహిత వైమానిక వాహనాలు (యుఎవి(, డ్రోన్లు, కొన్నిరకాల క్షిపణుల ధ్వంసం జరిగింది. వీటి శకలాలు భారతీయ భూభాగంలో పడ్డాయని వివరించారు. మనకు నిర్దిష్ట రీతిలో అందిన ఇంటలిజెన్స్ సమాచారంతో పాకిస్థాన్‌లోని షహబాజ్ జకోబాబాద్ ఎయిర్‌ఫీల్డ్‌పై దాడికి దిగినట్లు వివరించారు. అక్కడి ప్రధాన బిల్డింగ్‌పై దాడి జరిగింది. అదే విధంఅ సుక్కుర్ ఎయిర్‌బేస్ వద్దనే పాకిస్థాన్‌కు ఎక్కువగా నష్టం వాటిల్లిందని తెలిపారు. తాము సాగించిన దాడి ఇంతకు ముందెన్నడూ లేని రీతిలో సాగిన సర్ఫేస్ టు ఎయిర్ దాడి అని చెప్పారు. 80 నుంచి 90 గంటల వ్యవధిలోనే లక్షాల ఛేదన జరిగింది. తీవ్రనష్టం జరగదని గ్రహించే పాక్ సైనిక చర్య నిలిపివేతకు ప్రాధేయపడిందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం గురించి పైగా పాక్ వైపు జరిగిన నష్టం గురించి భారతదేశం సైనిక విభాగం నుంచి స్పందన వెలువడటం ఇదే తొలిసారి.

# ట్యాపింగ్ జరగలేదని కెటిఆర్ ప్రమాణం చేస్తావా? నేను చేయడానికి రెడీ: బండి



కరీంనగర్: ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'మీరు నాకు రక్ష ! నేను మీకు రక్ష ! మనమంతా ఈ దేశానికి, ధర్మానికి రక్ష !! అంటూ దేశం కోసం, ధర్మం కోసం పనిచేయాలనే చేప్పే దీక్షా వ్రతం ఈ రక్షా బంధన్, దేశ, ధర్మ రక్షణా దీక్షాను చేపడుదామని ఆశిస్తూ హిందూ బంధువులకు రక్షా బంధన్ శుభాకాంక్షలు' తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాధాకిషన్ రావు వాంగ్మూలంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పేరు చెప్పారని బండి సంజయ్ గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఎంఎల్‌సి కవిత కూడా చెప్పారని, ఆమె కూడా లీగల్ నోటీసులు ఇస్తారా? అని అడిగారు. బిర్ఎస్ పార్టీ ఎంఎల్ఎలు, మంత్రులపై కూడా కెసిఆర్ కు నమ్మకం లేకపోవడంతోనే వాళ్ల ఫోను కూడా ట్యాపింగ్ చేశారని ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బిఆర్ఎస్, కాంగ్రెస్ ఒకరినొకరు సహకరించుకుంటున్నారని దుయ్యబట్టారు. తండ్రి, తాతల పేరు చెప్పుకొని తాను రాజకీయాల్లోకి రాలేదన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు సవాల్ విసురుతున్నా.. ఫోన్ ట్యాపింగ్ జరగలేదని ప్రమాణం చేస్తావా? అని బండి ప్రశ్నించారు. తన కుటుంబంతో కలిసి వచ్చి తాను ప్రమాణం చేయడానికి రెడీగా ఉన్నానని స్పష్టం చేశారు.

# త్వరలో ఎఐ వర్శిటీ ఏర్పాటు

ఈ యాప్సిస్ విస్తరణతో హైదరాబాద్ ప్రపంచ సాంకేతిక, ఇన్నోవేషన్ కేంద్రంగా ఉన్న స్థానం మరింత బలపడిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. విస్తరించిన ఈ యాప్సిస్ గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను శనివారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఒరాకిల్, ఏఐ, కొత్త సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత మార్పుకు తోడ్పడుతూ ఈ యాప్సిస్‌హైదరాబాద్ వర్క్‌ఫోర్స్‌ను 500కి పైగా పెంచనుంది. సర్వీస్ ఆధారిత కంపెనీలను నడపడం తేలిక. కానీ ప్రొడక్ట్ ఆధారిత కంపెనీలు ఎక్కువ సవాళ్లు ఎదుర్కొంటాయి. హైదరాబాద్ టెక్ హబ్‌గా పెరుగుతున్న గుర్తింపు ప్రశంసనీయం అని, సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ ఎగుమతుల్లో తె లంగాణను అగ్రస్థానంలో ఉంచేందుకు ప్రభు త్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కంపెనీలు యూనికార్న్ స్థాయిని సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో మూడు మాత్రమే ఉన్న యూనికార్న్‌లు ఇప్పుడు హైదరాబాద్‌లో 30-40 కి పెరిగాయని, 400 సీట్లు ఉన్న ఈ కొత్త కార్యాలయం సామర్థ్యం భవిష్యత్తులో 4-6 రెట్లు పెరిగి రాష్ట్రం, నగరానికి మరింత గుర్తింపును తెస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. యూకే ప్రధాన కేంద్రంగా ఉన్న ఈ గ్లోబల్ ఒరాకిల్ భాగస్వామి ఐటీ సేవల సంస్థ హైదరాబాద్‌లో ప్రస్తు తం ఉన్న 200 మంది సిబ్బందిని వచ్చే రెండు సం వత్సరాల్లో 500 మందికి పైగా పెంచాలని ప్రణాళికలు ప్రకటించింది. అత్యాధునిక 400 సీట్ల సామర్థ్యంతో కూడిన కొత్త సౌకర్యాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌లో జోడించడం ద్వారా హైదరాబాద్‌ను ఒరాకిల్ క్లౌడ్, ఈఆర్‌పి, ఏఐ, ంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫర్మేషన్ సర్వీసులకు వ్యూహాత్మక కేంద్రంగా మరింత బలపరిచింది. ఈ కొత్త సెంటర్ ద్వారా ఒరాకిల్ క్లౌడ్/ఈఆర్‌పి కన్సల్టెంట్లు, ఏఐ/ఎంఎల్ ఇంజనీర్లు, సొల్యూషన్ ఆర్కిటెక్టులు, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ స్పెషలిస్టులు వం టి వందలాది అధిక నైపుణ్యాల ఉద్యోగాలు సృష్టించబడతాయి.

# గ్రేటర్‌లో కుండపోత..

హైదరాబాద్‌లో శనివారం రాత్రి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. రాత్రి ఎనిమిదిన్నర నుంచి సుమారు రెండు గంటల పాటు ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షం కురిసింది. ఈ వర్షానికి నగరమంతా అతలాకుతలమైంది. దీంతో జనసంచారం పూర్తిగా స్తంభించిపోయింది. రోడ్లన్నీ జలమయం కావడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తు న్నాయి.



# నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ సమస్యకు విముక్తి చూపించే పరిశోధనకు దేశపాక వెంకన్నకు ఓయూ డాక్టరేట్

## డాక్టర్ దేశపాక వెంకన్న జీవిత ప్రయాణం - యువతకు మార్గదర్శకం

నాచారం ఆగస్ట్ 09(వాయిస్ టుడే): డా. దేశపాక వెంకన్న జీవితం పట్ల ఉన్న గౌరవాన్ని, అంబేద్కర్ స్ఫూర్తిని, గ్రామీణ నేపథ్యాన్ని, అలాగే ఆయన సాధించిన ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ నేటి యువతకు మార్గదర్శకం అవుతుంది. చదువు అనేది కేవలం పుస్తకాల కష్టమే కాదు, జీవిత పోరాటం. ఈ మాటలకు నిజమైన ఉదాహరణ నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలంలోని మనిమద్దే అనే చిన్న గ్రామానికి చెందిన దేశపాక వెంకన్న. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోవడంతో తల్లి వైపు అమ్మమ్మ ఇంటిలో ఉండి విద్యను కొనసాగించారు. చదువు పట్ల ఉండే పట్టుదల, కుటుంబానికి చేయూత అందించాలన్న ఆత్మబలం ఆయనను జీవితంలో ముందుకు నడిపించింది. విద్యను ఓ ఆయుధంగా మలుచుకున్న వెంకన్న జీవితం చాలా మంది యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. మనిమద్దేలో 1వ తరగతి నుండి 4వ తరగతి వరకు చదువుకున్నారు. ఆపై చిత్తలూరు గ్రామంలోని సామాజిక సంక్షేమ హాస్టల్ లో ఉండి పదవ తరగతి వరకు విద్యాభ్యాసం కొనసాగించారు. తర్వాత నల్గొండలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. కానీ ఆర్థిక ఇబ్బందుల వలన సంప్రదాయ విద్యను కొనసాగించలేక, హైదరాబాద్ కి వలస వెళ్లి ఐటీఐ చేశారు.



రోజూ పని చేసి, రాత్రి వేళల్లో సెక్యూరిటీ ఉద్యోగాలు చేస్తూ ఎన్నో కష్టాలను ఎదుర్కొని విద్యను కొనసాగించారు. చదువంటే కల, అవసరం, ప్రయాణం అన్నట్టు, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి స్ఫూర్తి తో ఉన్నత విద్యా అభ్యసించాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ చేశారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. (సమాజ శాస్త్రం), బీఈడీ కూడా పూర్తి చేశారు.

2008లో, "నల్గొండ జిల్లాలో ప్రజా ఆరోగ్యంపై ఫ్లోరైడ్ నీటి ప్రభావం" అనే అంశంపై పీహెచ్ కోసం పరిశోధన ప్రారంభించి, ప్రొఫెసర్ సునంద పాండే గారి పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తి చేశారు. సామాజిక కోణం లో ప్రజా ఆరోగ్యం పై ఫ్లోరైడ్ నీటి ప్రభావం అనే అంశం మీద మొట్ట మొదటి సారీ పరిశోధన చేసింది సోషియాలజీ డిపార్ట్మెంట్ లో వెంకన్న గారు మాత్రమే. ఫ్లోరైడ్ ప్రాంత బాధితలకు మరియు ప్రభుత్వ యంత్రాంగంకు ఫ్లోరైడ్ నుండి విముక్తి పొందడానికి ఈ పరిశోధన చాలా ఉపయోగపడుతుంది. చివరికి 2025 లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ ప్రయాణం సాధారణమైనది కాదు. ప్రతి అడుగులోనూ పోరాటం ఉంది. కానీ చదువు పట్ల నిబద్ధత, సమాజం పట్ల బాధ్యత, కుటుంబం పట్ల ప్రేమ ఆయనను ఓ విజేతగా తీర్చిదిద్దాయి. ఒక చిన్న గ్రామం నుండి వచ్చిన వ్యక్తి సుస్థిరమైన శాస్త్రీయ విజ్ఞానాన్ని సంపాదించగలడు అనే నమ్మకాన్ని సమాజానికి చాటి చెప్పిన ఘనత ఆయనది. డా. దేశపాక వెంకన్న తన విజయం వెనుక నిలిచిన ముఖ్యంగా స్వర్గీయ అమ్మమ్మకి, అమ్మకి, తన జీవిత భాగస్వామి అయిన దీప్తి గారికి, సహకరించిన కుటుంబ సభ్యులకు, మిత్రులకు, గురువులకు, మరియు తన జీవిత ప్రయాణానికి తోడైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



## తెలంగాణలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోంది

### రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణలో ఉన్న పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు... రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోందని.. రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగా టూరిజం పాలసీని తీసుకవచ్చినట్లు... రెవెన్యూ పెంచేందుకు పర్యాటకులను ఆకర్షించే విధంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. సదరన్ ట్రావెల్స్ హైదరాబాద్ లకిడికపుల్‌లో ఏర్పాటు చేసిన...నూతన ప్రాంతీయ ప్రధాన కార్యాలయాన్ని... మరో తోటి మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఉత్తమ్ ప్రారంభించారు. సదరన్ ట్రావెల్స్ ప్రజలకు మంచి సర్వీస్ అందిస్తోందని... అమరావతికి ముందే తెలంగాణలో హోటల్ నిర్మించాలని... రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు. దిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ఈ ట్రావెల్స్ నిర్వాహకులు... సేఫ్టీగా పారదర్శకంగా ప్రజలకు ఉపయోగపడాలని... రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. దేశవ్యాప్తంగా 18 శాఖలు ఉన్నాయని... 50ఏళ్లకు పైగా అనుభవంతో, విభిన్నమైన హాలిడే ప్యాకేజీలపై... భారీ తగ్గింపులు అందిస్తోందని... సదరన్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కృష్ణ మోహన్ ఆలపాటి వెల్లడించారు.



## రక్షా బంధన్ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి రాఖీ కట్టిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మహిళలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 9(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రాఖీ పౌర్ణమి సందర్భంగా పలువురు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మహిళలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు నఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి బాచుపల్లి లోని తన నివాసం వద్ద కలిసి, రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. హన్మాంతన్న అనుబంధాల వేడుకను ఆనందోత్సాహలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపి అక్కా చెల్లెళ్లందరికీ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా మహిళల రక్షణ, సంక్షేమం అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని జాతీయ యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ఆగస్టు 9(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ చౌరస్తా లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి జాతీయ యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు..

అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. జాతీయ కాంగ్రెస్ దేశానికి ఎంతోమంది గొప్పనాయకులను అందించిందని కొనియాడారు. జాతీయ యువజన కాంగ్రెస్ కు ప్రతినిత్యం వహిస్తున్న నాయకులకు, మహిళ నాయకురాలకు,కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నసుయ్ మాజీ అధ్యక్షులు కూన రఘు గౌడ్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ సురేష్,మల్కాజ్గిరి జిల్లా జనరల్ సెక్రటరీ నిఖిల్ సాయి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, జిల్లా యువజన నాయకులు, నియోజకవర్గం యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో ప్రత్యేక పూజ

### - రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఇందిరానగర్ లో శ్రీ భక్త మార్కండేయ శివాలయం రామంతాపూర్ పద్మశాలి సంఘం నిర్వహించిన గాయత్రీ యజ్ఞము, యజ్ఞోపవీతధారణ కార్యక్రమం లో రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి హోమ కార్యక్రమంలో పాల్గొని శ్రీ భక్త మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పద్మశాలీలు రాఖీ పౌర్ణమి రోజు ఎంతో ఘనంగా నిర్వహించుకునే గాయత్రీ మంత్ర హోమ కార్యక్రమంలో గాయత్రి మంత్రంతో జంజరాలు మార్చుకోవడం ఎంతో శుభప్రదమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కొండ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి సిరిసాల విజయ ప్రకాష్, కోశాధికారి కొంగరి బాలచంద్రయ్య, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వనం యాదగిరి, వైస్ చైర్మన్ రాపోలు రామచంద్రం, చింతల సత్యనారాయణ, తిరందాసు శేషయ్య, చిక్క సత్యనారాయణ, దేవాలయ కమిటీ చైర్మన్ వెంకటయ్య, వైస్ చైర్మన్ వర్కాల పెంటయ్య, సకినాల కృష్ణ, రాపోలు రాములు, తిరందాస్ వెంకటేష్, గుర్రం అంబయ్య, ఇమ్మడి శ్రీనివాసులు, ఇమ్మడి శ్రీవాణి, ఉలుగొండ లక్ష్మీ, నిరోషా, వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి, రామంతపూర్ పద్మశాలి సంఘం ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఉలుగొండ నారాయణదాసు, తదితరులు పాల్గొన్నారు.



## కలికోట శంకర్ ఆధ్వర్యంలో 65వ యువజన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కూకట్‌పల్లి, ఆగష్టు 9(వాయిస్ టుడే) : 65వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కలికోట శంకర్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ డివిజన్ శ్రీహరి నగర్ కాలనీలో పూల మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా కలికోట శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక్కలాగా యువజన కాంగ్రెస్ పార్టీ విభాగం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో యువజన విభాగం ఎప్పుడు ముందుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన విభాగం కృషి ఎనలేనిది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆరిఫ్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు సుల్తాన్, కూకట్‌పల్లి జనరల్ సెక్రటరీ శ్రవణ్, అఫ్సర్, పవన్, చిన్నా, విక్రమ్, అంజి మరియు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ రాఖీలు కట్టిన మహిళామణులు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 9( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో రాఖీ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ రాఖీలను కట్టిన మహిళలు, మహిళామణులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రత్యేకగా నిలిచి ఈ రాఖీ పండుగ సందర్భంగా మహిళలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆశలు నెరవేర్చే ప్రజా నాయకుడికి రాఖీ పండుగ శుభాకాంక్షలు

### బిఆర్ఎస్ మహిళా విభాగం


కుత్బుల్లాపూర్ ఆగస్టు 8(వాయిస్ టుడే): సోదర,సోదరీమణుల బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను పురస్కరించుకొని పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు మహిళా ప్రజాప్రతినిధులు, నాయకురాలు, మహిళా విభాగం సభ్యులు, కార్యకర్తలు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపుతూ మంగళ హారతితో తమ సోదర భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలలో ప్రతీ పండుగకు ఒక ప్రత్యేకత ఉందని సోదర భావాన్ని తెలిపే రాఖీ పండుగ మరింత ప్రత్యేకమని, నా గెలుపులో ప్రత్యక్షంగా, పరోక్షంగా నా వెంట ఉండి నన్ను ప్రోత్సహించే మహిళమానులందరికీ, మా మహిళా నాయకురాళ్లకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు.



## అక్క చెల్లెమ్మలతో రాఖీ పౌర్ణమి జరుపుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌లి

### రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ రాఖీ కట్టిన మహిళ కాంగ్రెస్ అక్కచెల్లమ్మలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 9(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి నివాసం వద్దకు మహిళ కాంగ్రెస్ నాయకురాళ్ళు,కార్యకర్తలు,అక్కచెల్లమ్మ లు పెద్దసంఖ్యలో తరలివచ్చి మాజీ ఎమ్మెల్యే కోలాట నృత్యాలు, శంకు ధ్వనులతో స్వాగతం పలికి ప్రతి ఒక్కరు రాఖీ కట్టి ఆశీర్వదించడం జరిగింది.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గం నుండి పెద్దసంఖ్యలో తరలివచ్చిన అక్కచెల్లమ్మలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములతో పాటు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. సోదర, సోదరిమణుల అందమైన అనుబంధానికి ప్రతీకగా, ప్రేమతో పరస్పర రక్షణకు ప్రతిరూపం రాఖీ పండుగ మాత్రమే అన్నారు. రాఖీ పౌర్ణమి ద్వారా అక్కచెల్లమ్మలు మీ అందరి జీవితంలో వెలుగులుజిమ్మేలా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మహిళ కాంగ్రెస్ నాయకురాళ్ళు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.



ఉప్పల్ సీనియర్ జర్నలిస్టు శివాజీకి పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా శివాజీ కలిసి ఆయనకు శాలువా కప్పి స్వీట్లు తినిపించి ఆశీర్వాదం పొందారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి సీనియర్ రిపోర్టర్ శివాజీకి సీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

- (వాయిస్ టుడే ప్రతినిధి) ఉప్పల్



## ఎంపీ వద్దిరాజుకు రాఖీ కట్టిన చెల్లెలు శీలం లక్ష్మీ

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు చెల్లెలు శీలం లక్ష్మీ రాఖీ కట్టారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం సాయంత్రం లక్ష్మీ తన అన్న రవిచంద్రను బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని నివాసంలో కలిసి నుదుట బొట్టు పెట్టి హారతినిచ్చి రాఖీ కట్టారు,పరస్పరం మిఠాయి తినిపించుకున్నారు.



## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

నాచారం ఆగస్ట్ 09(వాయిస్ టుడే):సోదర భావానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి రక్షాబంధన్ వేడుకలను నాచారం రాఘవేంద్ర నగర్ లో శనివారం ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. నాచారం డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ నివాసంలో కుటుంబ సభ్యులు రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోపాల్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



నాచారం ఆగస్ట్ 09(వాయిస్ టుడే): సోదర భావానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి రక్షాబంధన్ వేడుకలను శనివారం ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. టిఆర్ఎస్ నాయకులు విజయ ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలు నాయకులు నివాసంలో రాఖీ వేడుకలను స్మిత ,విజయ,శైలజ,నిర్వహించారు. రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

## భువనగిరిలో ఘనంగా జిల్లా స్థాయి ప్రపంచ ఆదివాసి దినోత్సవం

### వేడుకల్లో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర్ రావు




భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, పగిడిపల్లిలో ఈ రోజు జిల్లా స్థాయి ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఐక్యరాజ్యసమితి 1994లో తీర్మానించిన ప్రకారం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఈ దినోత్సవం, గిరిజన సమాజం యొక్క గొప్ప చరిత్ర, సంప్రదాయాలు, సంస్కృతిని గుర్తించడమే కాకుండా, వారి హక్కులు, అభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణపై దృష్టి సారించే ఒక వేదికగా నిలుస్తుంది.జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీ టి. నాగి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన, గిరిజన సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంలో ప్రభుత్వ పథకాలు, విద్యా అవకాశాలు మరియు ఉపాధి సదుపాయాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ శంకర్ నాయక్, గణేష్ నాయక్, సంతోష్ నాయక్, మోహన్ బాబు రాజు నాయక్, రాజేష్ నాయక్, చిరంజీవి, సురేష్, భాస్కర్ నాయక్ పాల్గొని, గిరిజన సమాజ హక్కులు, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, యువతలో విద్య మరియు నైపుణ్యాభివృద్ధి అవసరంపై పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రైబల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, వార్డెన్లు, హాస్టల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఈ దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

# భారత్ విడిచి పోవండి ఉద్యమంలో క్విట్ ఇండియా అత్యంత కీలకమైన దశలో ముఖ్య ఘట్టాలు

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్

హైదరాబాద్, ఆగష్టు 9(వాయిస్ టుడే): నగరంలోని గాంధీభవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమం దీన్ని భారత్ విడిచి పోవండి ఉద్యమమని కూడా అంటారు భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత కీలకమైన దశ ఎప్పుడు ప్రారంభమైంది. 1942 ఆగస్టు 8స్థలం బొంబాయి (ప్రస్తుతం ముంబై) గ్వాలియా ట్యాంక్ మైదానం నాయకుడు: మహాత్మా గాంధీ ఆ రోజున గాంధీ (చేయాలి లేదా చచ్చాలి) అనే పిలుపు ఇచ్చారు.

#### ఎందుకు ప్రారంభమైంది

రెండవ ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్ ప్రభుత్వం భారత నాయకులను సంప్రదించకుండా భారతదేశాన్ని యుద్ధంలోకి లాగింది. 1942లో బ్రిటిష్‌లు ఇచ్చిన క్రిప్స్ మిషన్ ప్రతిపాదనలు భారత నాయకులు తిరస్కరించారు, ఎందుకంటే అవి పూర్తిస్థాయి స్వతంత్రం ఇవ్వలేదన్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ పాలనను వెంటనే ముగించాలని డిమాండ్ చేసింది.

#### ఎలా జరిగింది



ఆగస్టు 9 ఉదయం నుంచే గాంధీ, నెహ్రూ, పటేల్ లాంటి ప్రధాన నాయకులను అరెస్ట్ చేశారు. దీనివల్ల దేశవ్యాప్తంగా ప్రజలు స్వయంగా పెద్ద ఎత్తున నిరసనలు, సమ్మెలు, రైల్వే ట్రాక్‌లను అడ్డుకోవడం, టెలిగ్రాఫ్ లైన్లు తెంచడం, పరిపాలనా కార్యాలయాలపై దాడులు చేశారు. ఉద్యమం హింసాత్మకంగా మారిన చోట్ల పోలీసులు కాల్పులు జరిపారు.

#### ఎంతకాలం నడిచింది

ఉద్యమం 1942 ఆగస్టు నుండి 1944 వరకు చెలరేగి కొనసాగింది. 1944లో గాంధీ జైలు నుంచి విడుదలయ్యాక కూడా, కొంతమేర గుప్తంగా కార్యకలాపాలు కొనసాగాయి. బ్రిటిష్ ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని బలంగా అణచివేసింది, కానీ ఇది స్వాతంత్ర్యం కోసం చివరి పెద్ద మాస్ ముమ్మెంట్‌గా నిలిచింది.

**ప్రాముఖ్యత :** భారత స్వాతంత్ర్య పోరాటానికి ఇది తీవ్ర వేగం తెచ్చింది. 1947లో స్వాతంత్ర్యం సాధించడానికి ఇది ప్రధాన దారితీసింది. (చేయాలి లేదా చచ్చాలి)నినాదం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉప ముఖ్యమంత్రిలు బట్టి విక్రమార్క మంత్రులు పొన్నం ప్రభాకర్ జూపల్లికృష్ణారావు మాజీ పీసీసీ అధ్యక్షులు హనుమంతరావు కోదండరెడ్డి రాష్ట్ర చైర్మన్లు పెద్ద ఎత్తున సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రక్తం పంచుకుని పుట్టకున్నా అక్కా, చెల్లి అని ఆప్యాయంగా పిలిచే ఈ బంధానికి కుల మత బేధాలు లేవు

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, ఆగష్టు 9(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తన నివాసంలో ఇంటి ఆడపడుచు తొడబుట్టిన సోదరీమని సౌమిత్రి రాజ్యలక్ష్మి రాఖీ కట్టి, హారతి ఇచ్చి, స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించారు. అదేవిదంగా బాలానగర్ లో మార్కెట్ కమిటీ చైర్మన పుష్పా రెడ్డి నివాసంలో నిర్వహించిన రాఖీ వేడుకలకు హాజరైన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మహిళా సోదరీమణు లందరు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో అనురాగం, అనుబంధానికు ప్రతీకగా రాఖీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆప్యాయత, నమ్మకానికి అన్నా చెల్లెళ్ల అక్క తమ్ముడు మధ్య విడదీయరాని బంధానికి ప్రతీక రక్షాబంధన్ అని అన్నారు. ఎన్నాళ్ళయినా, ఎన్నే%శీ%ల్లయినా చెరిగిపోని బంధం అన్నా చెల్లెళ్ల అనుబంధమనీ, ఇంతటి గొప్ప అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అన్నారు. ఒక అన్నగా ఒక తమ్ముడిగా మీకు ఎల్లపుడు అండగా ఉంటా రాఖీ కట్టిన ప్రతి సోదరీమణులందరికీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ప్రతి మహిళను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆర్థిక అభివృద్ధి సాధిస్తూ వారిని స్వతంత్రులుగా ప్రగతి సాధించడం కోసం మహిళలు ఆర్థికంగా ఎదగడం కోసం మహిళా శక్తి పథకం తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మీ, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు రేష్మా, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు విజయలక్ష్మీ, మారుతీ పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

## యెల్లంల సంజీవరెడ్డిని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మూట కొండూరు మండల మాజీ అధ్యక్షుడు యేల్లంల సంజీవరెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్ లోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి ఆయనను పరామర్శించారు. యేల్లంల సంజీవరెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు. యేల్లంల సంజీవరెడ్డి తొందరగా కోలుకోవాలని బీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు.



**ప్రియతమ నేత భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి రాఖీ కట్టి రక్షాబంధన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్న భువనగిరి మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ పోతంశెట్టి మంజుల, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఆయన కుటుంబ సభ్యుల దృశ్యం.**

– భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)

## సోదర బంధానికి ప్రతీక రక్షాబంధన్

### రంగన్నగూడెం సర్పంచ్ కసుకుర్తి రంగామణి



(కృష్ణా జిల్లా ప్రతినిధి) హనుమాన్ జంక్షన్: గౌరవం, నమ్మకం, సోదరబంధాని కి ప్రతీక రక్షాబంధన్ అని రంగన్నగూడెం సర్పంచ్ కసుకుర్తి రంగామణి అన్నారు. బాపులపాడు వండలం రంగన్న గూడెం గ్రామములో ఈరోజు ఉదయం రక్షాబంధాన్ని పురస్కరించు కొని గ్రామ ప్రముఖులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, సోదర సమానులు, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు కు కసుమర్తి రంగా మణి రాఖీ కట్టి మిఠాయి తినిపించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా అళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ సోదరీమణి రంగన్న గూడెం సర్పంచ్ కసుకుర్తి రంగామణి గత నాలుగు సంవత్సరాలుగా రంగన్నగూడెం గ్రామ అభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సహకారంతో గ్రామంలో 33లక్షల లతో సిమెంట్ రోడ్లు, 1.20 కోట్లతో ఆర్.డి.ఎస్ పథకంలో నూతన విద్యుత్ లైన్ లు త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించారని కొనియాడారు. ఈ సందర్భంగా కసుకుర్తి రంగామణి కి ఆళ్ళ వెంకట గోపాలరావు, మణికృష్ణ దంపతులు నూతన వస్త్రాలను అందించారు.



## అదుపులోకి రాని కలుపు

### రైతుల ఆందోళన!

### సైంటిస్టులు పరిశీలించాలి.. రైతుల మోర!!

కోదాడ/ నడిగూడెం, ఆగస్టు 9(వాయిస్ టుడే ప్రతినిధి): నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని రైతులు ,కూలీల కొరత వలన, నాన అవస్థలు పడుతూన్నరూ, చల్లే పద్ధతిన వానాకాలం సీజన్లో కలుపు నివారణ కాక రైతులు దిక్కు తోచనిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. మండల పరిధిలోని రామాపురం, రత్నవరం, చాకిరాల గ్రామాల్లో ఎన్ని రకాల కలుపు మందులు స్ప్రే చేసిన ఫలితం లేకుండా పోతుందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ సైంటిస్టులు, అధికారులు పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చి ఆదుకోవాలని రైతులు ,రైతు సంఘం నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రామాపురం రైతులు బూతుకూరు వెంకటరెడ్డి , మారిశెట్టి నరసింహారావు, ఈద శ్రీనివాస్ రెడ్డి , వెంకటరెడ్డి, సింగారెడ్డి పుల్లారెడ్డి, అటూరి వెంకటరెడ్డి , మిండే రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ఆదివాసీ ప్రజలను అన్ని రంగాల్లో ముందుంచడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

**కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు**

**కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి క్లబ్ వరకు పోలీస్ అధికారులు,ఆదివాసీ నాయకులు, స్థానికులతో భారీ ర్యాలీ నిర్వహణ**

**కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 9 : శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణం నుండి కొత్తగూడెం క్లబ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు.కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పోలీస్ అధికారులు ఆదివాసీ నాయకులు ప్రజలు స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం కొత్తగూడెం క్లబ్లో ఈ ర్యాలీ నందు పాల్గొన్న ఆదివాసీ నాయకులు ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలకు ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోనే ఆదివాసి జిల్లాగా పేరొందిన భద్రాద్రి జిల్లాలో నివసించే ఆదివాసి ప్రజలు అన్ని రంగాల్లో ముందుండేలా చూడడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగానే ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల కోసం ప్రభుత్వం తరఫున జిల్లా పోలీస్ శాఖ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసి ప్రజలకు విద్య,వైద్యం, రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేయడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు శిక్షణ తరగతులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. చర్ల మండలంలోని చెన్నాపురం,పూసుగుప్ప సరిహద్దు గ్రామాల్లో సుమారుగా రెండు కోట్ల రూపాయల వ్యయంతో రెండు మొబైల్ హాస్పటల్ లను, దుమ్ముగూడెంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను,పూసగుప్ప నుండి చత్తీస్గడ్ సరిహద్దు వరకు రెండు కిలోమీటర్ల దూరం రోడ్డును సుమారుగా మూడు కోట్ల రూపాయలతో నిర్మించడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత యువతకు ఉపయోగపడే విధంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో పోలీస్ శాఖ సహకారంతో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ పునరావాస పాలసీకి ఆకర్షితులై ఈ సంవత్సర కాలంలో సుమారుగా 300 మందికి పైగా నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు లొంగిపోవడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీలకు అండగా ఉంటూ వారి సంక్షేమం,అభివృద్ధి కొరకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.అనంతరం జిల్లాలోని ఆదివాసీ కుటుంబాల నుండి ఉద్యోగాలలో చదువులో ప్రతిభ కనబరిచిన వారిని ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో పాల్గొన్న వారందరికీ ఈ సందర్భంగా సహపంక్తి భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్,చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, వన్టౌన్ సిఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్ ఇతర పోలీసు అధికారులు సిబ్బంది,ఆదివాసీ నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.



## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

### వెల్లివిరిసిన ప్రేమానురాగాలు

తొర్రూరు, ఆగస్ట్ 9 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంతో సహా , తొర్రూర్ డివిజన్ పరిధిలోని పలు మండలాలు, మండలాల చెందిన గ్రామాల్లో శనివారం నాడు రక్షాబంధన్, రాఖీ పౌర్ణమి పర్వదిన వేడుకలను ప్రజలు సాంప్రదాయబద్ధంగా ఆనందోత్సాహాలతో, అత్యంత ఘనంగా జరుపుకున్నారు. అక్కా ,తమ్ముళ్లు, అన్నా, చెల్లెల్ల సోదర ప్రేమకు , ప్రేమానురాగాలకు ప్రతీక అయిన రాఖీ పండుగను పురస్కరించుకుని శనివారం నాడు డివిజన్ వ్యాప్తంగా ప్రతి ఇంట్లో ఆనందోత్సాహాలు, సోదర , సోదరీమణుల అనురాగాలు వెల్లివిరిసాయి. రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా శనివారం తెల్లవారుజాము నుండి అక్క, చెల్లెలు తమ సోదరులకు రాఖీలు కట్టి వారు అనునిత్యం ఆనందోత్సాహాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో , సుఖ సంతోషాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ తమ ఆశీర్వాదాలను, శుభాకాంక్షలు అందజేశారు. రాఖీ పండుగ సందర్భంగా మహిళలు తమ తమ సోదరులకు రాఖీలు కట్టి కలకాలం తమకు రక్షగా ఉండాలని వారు ఆకాంక్షించారు. తమకు రాఖీలు కట్టి ఆశీర్వదించిన సోదరీమణులకు సోదరులు తమ శక్తిమేరకు కానుకలు అందజేసి తమ తోబుట్టువుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. జీవితాంతం తమ సోదరీమణులకు తాము అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని రాఖీలు అమ్మే దుకాణాలు, స్వీట్ షాపులు మహిళలు యువతులతో కళకళలాడుతూ సందడిగా కనిపించాయి. రాఖీలు కట్టిన తోబుట్టువులు తమ సోదరులకు మంగళ హారతులు ఇచ్చి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందోత్సాహాలతో సందడి చేశారు.



## మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా సత్తినేని శ్రీనివాస్ నియామకం

కరీంనగర్, ఆగస్టు 09(వాయిస్ టుడే): మున్నూరు కాపు సంఘ%శీ% తెలంగాణ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి గా కరీంనగర్ జిల్లా మంకమ్మ తోటకు చెందిన సత్తినేని శ్రీనివాస్ ను మున్నూరు కాపు సంఘ%శీ% తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్ట పురోషోత్త%శీ% పటేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ నియామక ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. మంకమ్మ తోట లోని మీసేవ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మున్నూరు కాపు సంఘ%శీ% తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా ఎన్ని కైన సత్తినేని శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు యువతను రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగి మున్నూరు కాపు కులాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లాటానికి కృషి చేస్తా నని అన్నారు. మున్నూరు కాపు యువతను సంఘటిత పరచి ఒకే తాటి పైకి తీసుక వెళ్తానని, మున్నూరు కాపుల ఐక్యత కోసం సదస్సులు సమావేశాలు నిర్వహించి మున్నూరు కాపులను గ్రామస్థాయి నుండే చైతన్య పరచటం జరుగుతుందని తెలిపారు. సహకరించిన కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు.

# దివంగత కేంద్ర మాజీ మంత్రి శివ శంకర్ కాంస్య విగ్రహాలు ట్యాంక్ బండ్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాలలో నెలకొల్పాలి

## ఎంపీ వద్దిరాజు



హైదరాబాద్, ఆగస్టు 9(వాయిస్ టుడే ): దివంగత కేంద్ర మాజీ మంత్రి,బడుగు బలహీన వర్గాల దిక్సూచి జస్టిస్ పుంజాల శివశంకర్ కి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఘనంగా నివాళులర్పించారు.శివశంకర్ 96వ జయంతి (ఆగస్ట్ 10వతేదీ) సందర్భంగా ఆ మహనీయుడు దేశానికి చేసిన విశేష సేవలను ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో గుర్తు చేశారు.శివశంకర్ పట్టుదల, కృషి, కార్యదీక్ష వల్లే మొదట ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో,ఆ తర్వాత జాతీయ స్థాయిలో బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు అమలులోకి వచ్చాయన్నారు.పేద కుటుంబంలో జన్మించి ఢిల్లీ, పెషావర్,అమృత్ సర్ తదితర చోట్ల తిరిగి అష్టకష్టాలు పడుతూనే విద్యపై మమకారంతో డిగ్రీ పట్టా అందుకున్న చైతన్యమూర్తి శివశంకర్ అని ఎంపీ రవిచంద్ర కొనియాడారు.బడుగు బలహీన వర్గాల ప్రజల పట్ల కొనసాగుతున్న వివక్ష, అణచివేతలు రూపుమాయాలంటే ఎస్సీ, ఎస్టీలకు అమలవుతున్న మాదిరిగానే బీసీలకు రిజర్వేషన్స్ అవసరం అని భావించి,అందుకు అహర్నిశలు పాటుపడిన ధీశాలి శివశంకర్ అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. పాలకుల నుంచి సానుకూల స్పందన కరువైనా కూడా ఏ మాత్రం నిరాశకు లోనుకాకుండా మరింత పట్టుదల, అకుంఠిత దీక్షా దక్షతలతో రిజర్వేషన్స్ సాధించి పెట్టిన శివశంకర్ అభినవ అంబేద్కర్ అని ఎంపీ వద్దిరాజు కొనియాడారు. న్యాయవాదిగా, న్యాయమూర్తిగా, కేంద్ర మంత్రిగా, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా, సిక్కిం,కేరళ రాష్ట్రాల గవర్నర్ గా పేద, బడుగు, బలహీన, అల్పసంఖ్యాక వర్గాలకు, దేశానికి శివశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఎంపీ రవిచంద్ర శ్లాఘించారు.ఆ మహనీయుడు తెలంగాణ ముద్దుబిడ్డ కావడం మనందరికి గర్వకారణమన్నారు.ఆయన స్ఫూర్తితో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ అమలు చేయాలని, ట్యాంక్ బండ్ తో పాటు అన్ని జిల్లా కేంద్రాలలో నిలువెత్తు కాంస్య విగ్రహాలు నెలకొల్పాలని ఎంపీ వద్దిరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## భద్రతా సిబ్బందికి రాఖీ కట్టిన కేంద్ర మంత్రి సతీమణి

కరీంనగర్, ఆగస్టు 09(వాయిస్ టుడే)బీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కంటికి రెప్పలా కాపాడుతున్న భద్రతా సిబ్బందికి మంత్రి సతీమణి బండి అపర్ణ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.




## శంకర్‌పల్లిలో 65వ భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

చేవెళ్ల... ఆగస్టు 9(వాయిస్ టుడే)శంకర్‌పల్లి మండల కేంద్రంలో 65వ భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల యువజన కాంగ్రెస్ సభ్యుల ఆధ్వర్యంలో నిరుపేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ యూత్ లీడర్ కొనింటి శశికాంత్, యూత్ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ మల్లేష్, అజస్, భరత్, ప్రశాంత్, సంపత్, కిషోర్, ప్రశాంత్, లోకేష్, రమేష్, నజీమ్, జగన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యార్లగడ్డకు రాఖీలు కట్టిన తెలుగు మహిళలు

గన్నవరం : అన్నచెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని తెలుగు మహిళలు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు రాఖీలు కట్టారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చిన తెలుగు మహిళలు రాఖి పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేసారు. తమకు అండగా ఉండాలని కాంక్షిస్తూ యార్లగడ్డ కు రాఖిలు కట్టి మిఠాయిలు తినిపించి పండుగ జరుపుకున్నారు. నియోజకవర్గంలోని మహిళలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉండి ఆదుకుంటానని ఈసందర్బంగా యార్లగడ్డ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా గన్నవరం నియోజకవర్గ అధ్యక్షురాలు, మరియు ముస్తాబాద పిఎసిఎస్ చైర్ పర్సన్ మేడేపల్లి రమ, ముల్పూరి సాయి కళ్యాణి, విజయవాడ రూరల్ మండల అధ్యక్షురాలు నెక్కంటి శ్రీదేవి, ఉంగుటూరు మండల సెక్రెటరీ గుడ్డేటి సుమతి, గన్నవరం మండలం ఎమ్మెస్ ప్రెసిడెంట్ కోనేరు రామమణి, బోడపాటి శ్రీదేవి, నువ్వుల ప్రమీల,అన్నే ధనలక్ష్మి, బోడపాటి కవిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



కోదాడ/నడిగూడెం ,ఆగస్టు 9(వాయిస్ టుడే ప్రతినిధి) : నడిగూడెం మండల వ్యాప్తంగా రాఖీ పండుగ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి వారి దీర్ఘాయువు, ఉన్నతి కోసం ఆకాంక్షించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఉదయం నుంచే గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా, గ్రామంలోని మహిళలు పట్టువస్త్రాలు ధరించి, తమ సోదరుల ఇళ్లకు వెళ్లి తిలకం దిద్ది, రాఖీలు కట్టారు. మిఠాయిలు తినిపించి ఆనందంగా గడిపారు. సోదరులు సైతం తమ అక్కచెల్లెళ్లకు బహుమతులు ఇచ్చి, జీవితాంతం తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. యువత, చిన్నపిల్లలు కూడా ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలుచోట్ల పాఠశాలల్లో విద్యార్థులు తమ స్నేహితులకు రాఖీలు కట్టుకొని పండుగ ప్రాముఖ్యతను చాటారు. రక్షాబంధనం కేవలం సోదర-సోదరీ బంధానికే కాకుండా, స్నేహం, అనురాగాన్ని కూడా సూచిస్తుందని వారు తెలిపారు. పండుగ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు. ఈ వేడుకల వల్ల కుటుంబ సభ్యుల మధ్య ఆప్యాయత, అనుబంధం మరింత పెరిగాయని గ్రామ పెద్దలు తెలిపారు.



## అన్నాచెల్లెళ్ల దృఢమైన బంధానికి చిహ్నం రక్షాబంధన్

### బిజెపి నాయకులు- మాజీ మేయర్ వై.సునీల్ రావు

కరీంనగర్, ఆగస్టు 09(వాయిస్ టుడే): అన్నా చెల్లెలు అక్కా తమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పండుగ అని బిజెపి నాయకులు- మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు.కరీంనగర్ లో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 33వ డివిజన్ భగత్ నగర్ లో మాజీ మేయర్ వై.సునీల్ రావుకు ఆయన సోదరీ సుధీరలతో పాటు క్యాంపు కార్యాలయంలోబ్రహ్మకుమారీలు,బీజేపీ సౌత్ జోన్ అధ్యక్షురాలు గాయత్రీ దేవి మరియు పలువురు మహిళలు,యువతులు రాఖీని కట్టి స్వీట్ తినిపించి అన్నాచెల్లెల అక్క తమ్ముళ్ల ప్రేమానురాగాన్ని పంచుకున్నారు. నగర ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 10 ఆగష్టు 2025



## గిరిజన యువత ఉన్నత విద్యను అభ్యసించాలి

### జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత

కరీంనగర్, ఆగస్టు 09(వాయిస్ టుడే): గిరిజన యువత ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని గిరిజన అభివృద్ధి అధికారి సంగీత పిలుపునిచ్చారు. కరీంనగర్లోని విజయపురి లోని గిరిజన సంక్షేమ హాస్టల్లో నిర్వహించిన ప్రపంచ గిరిజన దినోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని కొమరం భీమ్ కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని గిరిజన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్ మాట్లాడుతూ ఆగస్టు 9, 1994లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ గిరిజన దినోత్సవం నిర్వహించాలని అధికారికంగా పిలుపునిచ్చింది. అందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా జాతీయస్థాయిలో గిరిజన దినోత్సవం అని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. 10 శాతం గిరిజన రిజర్వేషన్లను పార్లమెంట్లో చట్టం చేసి రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్లో తక్షణమే చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సేవాలాల్ మహారాజ్, కొమురం భీం, ఏకలవ్యుడు,టాను నాయక్ ల స్ఫూర్తితో గిరిజన తెగలు ఐక్యంగా తమ హక్కుల సాధనకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గిరిజన యూనివర్సిటీని తక్షణమే ప్రారంభించాలని,బయ్యారం ఉక్కు పరిశ్రమ ను ప్రారంభించి గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మైదాన ప్రాంత గిరిజనుల అభివృద్ధికి ఐటీడీలను ఏర్పాటు చేయాలని కోరారు. ఆదివాసి తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గుర్రాల రవీందర్ మాట్లాడుతూ పోడు సాగు దారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం సాగుచేసుకుంటున్నగిరిజన రైతులకు పోడు పట్టాలుఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## జిల్లా కలెక్టర్లతో విద్యుత్ శాఖ పై సెక్రటేరియట్ నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వీడియో కాన్ఫరెన్స్

**గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లు**

**ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి**

**ఏజెన్సీ ప్రాంత అధికారులు.. ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల వివరాలు పంపండి**



కరీంనగర్, ఆగస్టు 09(వాయిస్ టుడే): సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్,ఎస్ పి డి సి ఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు.అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్ కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు.సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నాం అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

## ఘనంగా క్విట్ ఇండియా దినోత్సవం

**స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక ఘట్టం క్విట్ ఇండియా ఉద్యమం**

**నగర కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జండా ఆవిష్కరించిన నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



కరీంనగర్, ఆగస్టు 09(వాయిస్ టుడే): స్వాతంత్య సంగ్రామంలో కీలక ఘట్టం క్విట్ ఇండియా ఉద్యమం అని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆనాడు రెండవ ప్రపంచ యుద్ధంలో భారతదేశాన్ని ఉపయోగించుకోవాలని బ్రిటన్ భావించిందని భారత దేశానికి స్వాతంత్ర్యం ఇస్తేనే యుద్ధానికి మద్దతు ఇవ్వాలని భారతీయులు భావించారని ఇందుకు బ్రిటన్ అంగీకరించలేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. భారతీయులను ఒప్పించి యుద్ధంలో దించుటకు సర్ స్రాఫర్డ్ క్రిప్స్ అనే మంత్రిని బ్రిటన్ భారత్ కు పంపించడం జరిగిందని గవర్నర్ జనరల్ కౌన్సిల్ లో రక్షణ సభ్యునిగా భారతీయుడ్ని నియమించాలనే భారత్ ప్రతిపాదనను బ్రిటన్ అంగీకరించక పోవడం వల్ల దౌత్యం విఫలమైందని 1942 ఆగస్టు 8న బొంబాయిలోని వార్ధాలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై బ్రిటిష్ పాలన అంతమవ్వాలని క్విట్ ఇండియా తీర్మానం ఆమోదించడం జరిగిందని నరేందర్ రెడ్డి అన్నారు. ఆగష్టు 9న ఎన్నో నిర్బంధాల మధ్య క్విట్ ఇండియా ఉద్యమం విజయవంతం అయిందని కానీ ఎందరో ఉద్యమకారులు అమరులయ్యారని మరెందరినో జైళ్ళల్లో బంధింపబడ్డారని నరేందర్ రెడ్డి గుర్తు చేశారు.ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమం మొత్తం గాంధీ,నెహ్రూ తో పాటు ఎందరో మహానుభావులు కాంగ్రెస్ జండా పట్టుకొని పోరాటం చేశారని అటువంటి కాంగ్రెస్ పార్టీ జండా మోయడాన్ని నిరంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా గర్వపడుతామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,రవీందర్ గౌడ్,మేరాజ్,అష్రఫ్,సుదర్శన్,షబానా మహమ్మద్,ముల్కల కవిత, జ్యోతిరెడ్డి,మాసూమ్ ఖాన్,యనమల మంజుల,హసీనా, సాయిరాం, బషీర్, ఖలీల్ పాల్గొన్నారు.

# మీ 10 ఏళ్ల అవినీతికి మేం రక్ష.. మా దోపిడీకి మీరు రక్ష

**ఇదీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరు.**

**విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్‌లో ఎందుకు చర్చించలేదు?**

**ఫోన్ ట్యాపింగ్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ విచారణపై మాకు నమ్మకం లేదు**

**కేటీఆర్ లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు**

**కేటీఆర్ లెక్క కొంపలు ముంచే తెలివి నాకు లేదు**

**ఫోన్ ట్యాపింగ్ కాలేదని హరీష్ రావు ప్రమాణం చేయగలరా?**

**కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్.**

**కుటుంబ సభ్యులు, జర్నలిస్టులతో కలిసి రాఖీ సంబురాలు జరుపుకున్న కేంద్ర మంత్రి**




కరీంనగర్, ఆగస్టు 09(వాయిస్ టుడే): రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయి. మీ 10 ఏళ్ల అవినీతికి మేం రక్ష మా దోపిడీకి మీరు రక్ష. అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరికొకరు అవినీతి,దోపిడీలకు రక్షగా నిలుస్తూ ప్రజలను వంచిస్తున్నాయి" అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు.10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని తేలినా కేసీఆర్ కుటుంబంపై కాంగ్రెస్ చర్యలు తీసుకోకపోవడానికి ఆ రెండు పార్టీల మధ్యనున్న 'రక్షా' బంధమే కారణమని ఎద్దేవా చేశారు.కాళేశ్వరం కమిషన్ నివేదికను కేబినెట్ లో చర్చించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్ లో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. పెద్ద ఎత్తున వాటాలు ముట్టినందునే ఆ కమిషన్ నివేదిక గురించి కనీసం పెదవి కూడా విప్పడం లేదని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేటీఆర్ ఇచ్చే లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. రాజకీయంగా నేరుగా ఎదుర్కొనే దమ్ములేకు చేసిన తప్పులు,పాపాల నుండి తప్పించుకునేందుకు లీగల్ నోటీసుల పేరుతో భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ను "ఫోన్ ట్యాపింగ్ జరిగిందని మావద్ద సమాచారముంది. ఆధారాలున్నాయి. ఇదే విషయంపై ఏ గుడికైనా కుటుంబ సభ్యులతో కలిసి వస్తా. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని దేవుడి సాక్షిగా ప్రమాణం చేస్తా.అదే సమయంలో నువ్వు కూడా నీ భార్యాపిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వచ్చి ఫోన్ ట్యాపింగ్ జరగలేదని వాళ్లందరితో కలిసి ప్రమాణం చేస్తావా?"అని సవాల్ విసిరారు. దమ్ముంటే తన సవాల్ కు స్పందించాలని అన్నారు.

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ లోని తన నివాసంలో బండి సంజయ్ కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, జర్నలిస్టులతో కలిసి రాఖీ సంబురాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి రాఖీలు కట్టి స్వీట్లు తిన్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానామిచ్చారు.రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు.ఈ దేశ, ధర్మ రక్షణ కోసం కలిసికట్టుగా ఉంటూ నాకు నువ్వు రక్ష, నేను నీకు రక్ష అని చెప్పేలా జరుపుకునే పండుగ. ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని కోరుకుంటున్నా. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం చాలా విచిత్రమైన పరిస్థితులులున్నాయి. 'మీ అవినీతికి మేం రక్ష.మా దోపిడీకి మీరు రక్ష' అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కలిసి దోచుకుంటున్నాయి. అందుకే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి,అక్రమాలపై విచారణల పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు. అట్లాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుంటే నిలదీయకుండా బీఆర్ఎస్ రక్షణ కవచంగా నిలిచింది. ఈ పార్టీల సంగతి ప్రజలు అర్థం చేసుకోవాలి.కేటీఆర్ లీగల్ నోటీసులపై మాట్లాడుతూ నేను ఏం తప్పు చేప్పిన? సాక్షాత్తు మీ చెల్లెలు కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పారు కదా? ఆమెకు లీగల్ నోటీసులిస్తారా? రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో పెద్దాయన(కేసీఆర్) చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశారని చెప్పారు కదా? ఆ విషయాన్ని కోర్టు ముందుంది.ఆయనకు నోటీసులిస్తావా? అసలు నోటీసులు ఇవ్వాలనుకుంటే కేసీఆర్,ఆయన కొడుకు ఎప్పటికీ జైల్లోనే ఉంటాను. వాళ్లు తిట్టని తిట్లు లేవు.మాట్లాడని బూతుల్లేవు. చేయని తప్పులు లేవు. జరపని అవినీతి లేదు.నోటీసులిస్తే ఏం చేయాలో నాకు తెలుసు. అంతకంటే నోటీసులు ఎక్కువ నా దగ్గరున్నాయి.ఒక రాజకీయ నాయకుడివై ఉండి నేరుగా ఎదుర్కొనే దమ్ములేక చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి లీగల్ నోటీసులతో బెదిరించాలనుకోవడం అంతకంటే మూర?త్వం లేదు.ఆ నోటీసులకు భయపడే వ్యక్తిత్వం నాది. అయ్య పేరు చెప్పుకుని రాజకీయాల్లో రాలేదు. దేశం కోసం, ధర్మ రక్షణ కోసం రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసి జైలుకు పోయి వచ్చినోడిని.ఏ గుడికి అంటే ఆ గుడికి నా కుటుంబంతో సహా వస్తా నువ్వు కూడా నీ భార్యా, పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వస్తావా? వచ్చి ఫోన్ ట్యాపింగ్ తో నాకు సంబంధం లేదు? అని ప్రమాణం చేయిస్తావా?నువ్వు ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు నేను, నా కుటుంబ సభ్యులంతా ప్రమాణం చేస్తాం. నీకు ఆలయంపై నమ్మకం లేదంటే మసీదు, చర్చికైనా వెళదాం. ప్రమాణానికి సిద్ధమా? నా సవాల్ కు స్పందించాలని కోరుతున్నా. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సిగ్గు,శరం, రోషం ఉంటే ఆ పార్టీని వదిలి బయటకు రావాలి. ఎందుకంటే ఆనాడు మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుసహా అందరి ఫోన్లను ట్యాప్ చేశారు.అయినా మీరు ఇంకా ఎట్లా బీఆర్ఎస్ లో ఉంటున్నారో అర్థం కావడం లేదు.కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కూడా నివేదిక ఇచ్చింది.దీనిపై కేబినెట్ లో చర్చ జరిగింది. అయినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? మళ్లీ అసెంబ్లీ పేరుతో కాలయాపన ఎందుకు? అట్లాగే విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలపై కమిషన్ నివేదిక ఇచ్చింది. మరి దీనిపై కేబినెట్ లో ఎందుకు చర్చించలేదు? దీనిపై ఎందుకు స్పందించడం లేదు? విద్యుత్ కొనుగోళ్ల అక్రమాల సొమ్ములో వాటా ముట్టింది కాబట్టి దీనిపై నోరు విప్పడం లేదా? ప్రభుత్వం సమాధానం చెప్పాలి.ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరిపించాలనే విషయంలో మాకు స్పష్టత ఉంది. ఎందుకంటే సిట్ పరిమితి చాలా తక్కువ.ఎందుకంటే మావోయిస్టుల పేరు చెప్పి రాజకీయ ప్రముఖుల, సినీ తారల, వ్యాపారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఫోన్ నెంబర్లను ట్యాప్ చేసి బ్లాక్ మెయిల్ చేసి వసూళ్లకు పాల్పడ్డారు.ఆ డబ్బుల లావాదేవీలకు సంబంధించి పూర్తిస్థాయి వాస్తవాలు వెలుగులోకి రావాలంటే ఈడీ మాత్రమే విచారణ చేస్తేనే అది సాధ్యమవుతుంది. అట్లాగే టెలికం రెగ్యులేటరీ అథారిటీ నిబంధనలను ఉల్లంఘించి కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించింది.ఇది పూర్తిగా కేంద్ర పరిధిలోని అంశం.ఎస్ఐబీ చీఫ్ గా ప్రభాకర్ రావును నియమించడం కేంద్ర హెూంశాఖ నిబంధనలకు విరుద్ధం. ఎందుకంటే ఎస్ఐబీ చీఫ్ గా నియమితులైన వ్యక్తి ఐజీ స్థాయి అధికారి అయి ఉండాలి. కానీ ప్రభాకర్ రావు అప్పటికే రిటైర్డ్ అయ్యారు. అయినప్పటికీ ప్రభాకర్ రావు ఐజీగా కొనసాగుతున్నారని కేంద్ర హెూంశాఖకు కేసీఆర్ తప్పుడు సమాచారమిచ్చి ఎస్ఐబీ చీఫ్ గా నియమించారు. అట్లాగే జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు సిట్ పోలీసులు ఆధారాలతోసహా వెల్లడించారు. జడ్జీలకు నోటీసులిచ్చి పిలిచి స్టేట్ మెంట్ రికార్డ్ చేసే అధికారం సిట్ కు ఉందా? అది జరిగే పనికాదు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రుల ఫోన్లను కూడా గత ప్రభుత్వం ట్యాప్ చేసింది.ఆ ఆధారాలు సిట్ వద్ద ఉన్నాయి.ఫోన్ ట్యాప్ నిందితులిచ్చిన కన్ఫెషన్ స్టేట్ మెంట్ లోనూ ఈ వివరాలు వెల్లడించారు. అట్లాంటప్పుడు సీఎంకు నోటీసులిచ్చి విచారణకు రమ్మని ఆదేశించే సాహసం సిట్ చేయగలుగుతుందా? సాధ్యమయ్యే పని కాదు. పెద్దాయన(కేసీఆర్) చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ప్రధాన నిందితులు రాధాకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించారు. నాటి డీజీపీ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ప్రభాకర్ రావు చెప్పారు. అయినా ఇంతవరకు వాళ్లకు నోటీసులిచ్చి పిలిచే సాహసం కూడా సిట్ చేయలేకపోతోంది.కేంద్ర హెూంశాఖ నిబంధనల ప్రకారం ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించి సేకరించిన సమాచారం, డేటాను ప్రతి ఏటా జనవరిలో,జూన్ లో మాత్రమే ధ్వంసం చేయాలి.కానీ కేసీఆర్ ప్రభుత్వం ఆ పని చేయలేదు. ఏళ్ల తరబడి వేలాది మంది ఫోన్లను ట్యాప్ చేసి ఆ డేటాను భద్రపర్చుకుంది. తమ స్వార్థ ప్రయోజనాలకు అనుగుణంగా వాడుకుంది.ఎప్పుడైతే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోతుందని సర్వేలు తెలిపాయో ఓడిపోయినట్లు ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయో అప్పుడు మాత్రమే అంటే నవంబర్, డిసెంబర్ నెలల్లో మాత్రమే తమ వద్దనున్న డేటాను పూర్తిగా ధ్వసం చేసింది... ఫోన్ ట్యాపింగ్ ద్వారా అనేక వివరాలు సేకరించి వ్యాపారులను, రాజకీయ నాయకులకు,ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను, సినీ తారలను బెదిరించి వందల కోట్ల రూపాయలను వసూలు చేసినట్లు విచారణ సందర్భంగా బయటపడుతున్నాయి. ఆ డబ్బులు ఎక్కడికి పోయాయి? అనే విషయాలను తేల్చడం సిట్ అధికారుల స్థాయికి మించిన పని. వీటిని దృష్టిలో ఉంచుకునే సీబీఐ, ఈడీ విచారణ జరపాలని కోరుతున్నాం.ఇదే అంశంపై కేంద్ర దర్యాప్తు సంస్థలు మాత్రమే జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది. కేటీఆర్ లెక్క కొంపలు ముంచే తెలివి నాకు లేదు. సిగ్గుండాలే. భార్యభార్తల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన నీచులు మీరు.అసలు ఎస్ఐబీ దేని కోసం పనిచేయాలి? మావోయిస్టుల కదలికల కోసం పనిచేయాలి కదా?ఎంతో మంది ఎస్ఐబీ అధికారులు మావోయిస్టుల చేతిలో బలయ్యారని తెలియదా? కానీ మీ ప్రభుత్వంలోని ఎస్ఐబీ ఏం చేసింది? రాజకీయ నాయకుల, వ్యాపారస్తుల,సినిమా యాక్టర్ల ఫోన్లను ట్యాప్ చేసి బ్లాక్ మెయిల్ తో డబ్బులు చేసుకున్నరు. ఎస్ఐబి విషయంలో మీ తెలివి ఇది.అందుకే కదా మీరు బెంగాల్,కర్నాటక రాష్ట్రాల్లో డబ్బులు పంచింది. బెంగాల్ లో మమతా బెనర్జీ వద్దకు పోయి మీ అయ్య డబ్బులు పంచేందుకు సిద్ధమైతే మమతా బెనర్జీ మీ అయ్యను గుర్తు పట్టకపోతే ఇబ్బంది పడ్డది నిజం కాదా?నేను వ్యక్తిగత విషయాలకు పోవద్దని ఆలోచిస్తున్నా. లేకుంటే నీ బండారమంతా బయటపెడతా. నాపైన,మా కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు పెట్టి జైలుకు పెట్టిన మీరా మాట్లాడేది?కేంద్ర సంస్థలు నేరుగా ఈ అంశంపై విచారణ జరిపే అవకాశం లేదు. అందుకే కదా సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేస్తోంది. ఇదే విషయంపై హైకోర్టులో బీజేపీ కేసు వేసినం.దాని కోసమే పోరాడుతున్నం కదా? పైగా ఎస్ఐబీ తరపున ప్రభాకర్ రావు మావోయిస్టుల పేరుతో నాతోసహా అనేక మంది నెంబర్లను టెలికమ్యూనికేషన్ కు పంపి ట్యాపింగ్ చేయించారు. కేంద్ర, రాష్ట్రాలు నమ్మకంతో నడుస్తాయి.ఆ నమ్మకంతోనే రాష్ట్రం నుండి పంపిన ఫోన్ నెంబర్ల ట్యాపింగ్ కు టెలికమ్యూనికేషన్ అనుమతి ఇచ్చింది.కేంద్రం అనేక నిధులు రాష్ట్రానికి ఇస్తుంది.అవి సక్రమంగా వినియోగించాల్సిన బాధ్యత రాష్ట్రంపైనే ఉంది.అవినీతి జరిగితే రాష్ట్రమే విచారణ జరిపించాల్సి ఉంటుందే తప్ప కేంద్రం నేరుగా జోక్యం చేసుకునే వీల్లేదు.సిట్ అధికారులపై మాకు నమ్మకం ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం లేదు.కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళు ,,ఫార్ములా ఈ రేసుసహా అనేక కేసుల్లో విచారణ పేరుతో జాప్యం చేస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు.అందుకే సీబీఐ విచారణ అడుగుతున్నాం.పైగా జడ్జీలను, ముఖ్యమంత్రిని,కేంద్ర శాఖల అధికారులను పిలిచి విచారణ జరిపే అధికారం,ఆ స్థాయి సిట్ కు ఉందా? లేదు కదా? పైగా విచారణను జాప్యం కాకుండా త్వరితగతిన చేయాలి.అది సిట్ తో కాదు.అందుకే సీబీఐ విచారణ అడుగుతున్నాం.ఫోన్ ట్యాపింగ్ విషయంలో కల్వకుంట్ల కవితకు కూడా నోటీసులిచ్చి విచారణ జరపాలని కోరుతున్నా.అట్లాగే ఫోన్ ట్యాపింగ్ జరగలేదని హరీష్ రావును ప్రమాణం చేయమనండి చూద్దాం కేసీఆర్ అరాచకాలవల్ల ఆనాడు రాష్ట్రంలోని సామాన్య ప్రజలు కూడా ఒకరికొకరు వాట్సాప్,సిగ్నల్ ద్వారా మాట్లాడుకునే వాళ్లంటే పరిస్థితి ఎట్లుందో అర్థం చేసుకోవచ్చు అన్నారు.

# జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్విట్ ఇండియా దినోత్సవం

**స్వతంత్ర వీరుల త్యాగాలను దేశ ప్రజలు ఎన్నటికీ మరువలేరు**

**డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**



కరీంనగర్, ఆగస్టు 09(వాయిస్ టుడే): క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి రహ్మత్ హుస్సేన్,వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మకర్ రెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, రహమత్ హుస్సేన్ మాట్లాడుతూ రాక్షస పాలన చేస్తున్న బ్రిటిష్ సామ్రాజ్యాన్ని దేశం నుండి తరిమికొట్టాలని భారతదేశంలో స్వాతంత్రం తీసుకురావాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ 1942లో క్విట్ ఇండియా ఉద్యమాన్ని చేపట్టడం జరిగింది,దాని కొనసాగింపుగా ఎన్నో ఉద్యమాలు పోరాటాలు సత్యాగ్రహాలు ధర్నాలు నిరాహార దీక్షలు చేపట్టి 1947 ఆగస్టు 15 న మహాత్మా గాంధీ నేతృత్వంలో విదేశానికి స్వాతంత్రం రావడం జరిగిందని,ఈ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ లాల్ బహుదూర్ శాస్త్రి బాలగంగాధర్ తిలక్ ఇలాంటి ఎంతోమంది మహనీయులను ఈ దేశం యావత్తు స్మరించుకోవడం జరుగుతుందని,కానీ నేడు దేశంలో పరిపాలిస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మరోసారి ప్రజలు ఉద్యమానికి నాంది పలకవలసిన సమయం ఆసన్నమైనదని రాజ్యాంగ వ్యవస్థ పై ప్రజాస్వామ్య వ్యవస్థ పై బిజెపి ఉక్కుపాదం మోపడాన్ని ప్రజలు గమనిస్తున్నారని బిజెపి అరాచక పాలన బ్రిటిష్ ప్రభుత్వాన్ని తలపిస్తున్నదని అందుకే ప్రజలంతా ఏకమై బిజెపి ఈ దేశం నుండి తరిమికొట్టాలని భారతదేశాన్ని కాపాడుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్,పత్తి మధుసూదన్ రెడ్డి, వెన్న రాజ మల్లయ్య,లింగంపల్లి బాబు,బొబ్బిలి విక్టర్,వంగల విద్యాసాగర్,హైమద్, మాదాసు శ్రీనివాస్,చింతల కిషన్, కుంభాల రాజ్ కుమార్,గంగుల దిలీప్,సిరికొండ శివప్రసాద్,రాచర్ల పద్మ, మల్యాపురం అనిల్ కుమార్, నాత శ్రీనివాస్ పాల్గొన్నారు.